క్లుప్తంగా

ఎంఎస్ స్వామినాథన్ మృతికి సంతాపం

మంగళగిరి: హరిత విప్లవ పితామహుడు, భారత వ్యవసాయ శాస్త్రవేత్త, జన్యుశాస్త్ర నిపుణుడు ఎంఎస్ స్వామినాథన్ మృతి భారత వ్యవసాయ రంగానికి తీరని లోటని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎంఎస్ స్వామినాథన్ మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. దేశ వ్యవసాయ రంగ చరిత్రలో స్వామినాథన్ ఆవిష్కరించిన నూతన అధ్యయనాల ద్వారా కలకాలం జీవించి ఉంటారన్నారు.

వినాయకుడికి శాంతికల్యాణం



మంగళగిరి: నగరంలోని గణపతినగర్‌లో కల వినాయకుని ఆలయంలో గురువారం స్వామి వారికి శాంతి కల్యాణం నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు, కల్యాణం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కల్యాణాన్ని తిలకించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి ప్రారంభించారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



మంగళగిరి: నగర పరిధిలోని యర్రబాలెంలో గురువారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. బుడిగ జంగాలను ఎస్సీలలో చేర్చాలని జేసీ శర్మ ఇచ్చిన రిపోర్టును అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి బుడిగ జంగాలపై ఉన్న ప్రేమకు నిదర్శనమని నాయకులు కొనియాడారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గుండాల శ్రీనివాసరావు, దానబోయిన నాగయ్య, రమిడిశెట్టి గోపి, కాపరౌతు భాస్కరరావు, బుడిగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు యలమర్తి మధు, నాయకులు ఊర వెంకటేశ్వర్లు, కిన్నెర శ్రీను, గంధం శ్రీను, ఊర చినఅంజయ్య, గంధం బాలాజీ, ఊర గోపి, భూతం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్ కృషితోనే ఆహారభద్రత

తెనాలి: దేశంలో పెరుగుతున్న జనాభాకు కావాల్సిన ఆహారధాన్యాలను ముందుగానే అంచనా వేసి, ప్రభుత్వాల సహకారంతో తగిన ప్రణాళికలతో సాధించిన హరిత విప్లవకారుడు డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు విచారం వ్యక్తంచేశారు. దేశంలో ఆహార భద్రత ఆ మహనీయుడి కృషివల్లనే సాధ్యమైందని గురువారం ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు. వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకు, ఈ రంగంపై ఆధారపడిన ఎందరో బడుగు, బలహీనవర్గాల ప్రజల జీవనప్రమాణాలు పెరుగుదలకు స్వామినాథన్ సిఫార్సులను అమలుచేసి ప్రభుత్వాలు తోడ్పడాలని సూచించారు. అప్పుడే స్వామినాథన్‌కు నిజమైన నివాళి అర్పించినట్టు కాగలదని స్పష్టంచేశారు.

రేబిస్‌పై అప్రమత్తత అవసరం



గుంటూరు మెడికల్: కుక్కకాటు ద్వారా సంభవించే ప్రాణాంతక రేబిస్ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ సూచించారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా గురువారం జీజీహెచ్‌లో సిబ్బందికి వ్యాక్సినేషన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రేబిస్ వ్యాధి లక్షణాల గురించి ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాలని సూచించారు. కుక్కకాటు తీవ్రంగా పరిగణించి జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. సొంతంగా వైద్యం చేసుకోకుండా వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు మాట్లాడుతూ కుక్క కరిచిన వెంటనే వైద్యుల వద్దకు వెళ్లి వ్యాక్సిన్ తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అన్ని ఆరోగ్య కేంద్రాల్లో కుక్కకాటు బాధితులకు ఏఆర్‌వీ వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచిందని, ప్రతి రోజూ ఉచితంగా చేస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో డెప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, సివిల్ సర్జన్ ఆర్ఎంవో డాక్టర్ బత్తుల వెంకట సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ కె.ఆశా సజని పాల్గొన్నారు.

మహనీయుడు గుర్రం జాషువా

- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)
- ఘనంగా జాషువా జయంతి వేడుకలు



గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)

మంగళగిరి: కవి రాజు కన్నా గొప్పవాడని చాటిచెప్పిన మహనీయుడు గుర్రం జాషువా అని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) కొనియాడారు. గురువారం గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకుని నగరంలో రాజీవ్‌సెంటర్‌లో కల గుర్రం జాషువా భవన్(సచివాలయం) వద్ద కల గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన జాషువా జయంతి కార్యక్రమంలో పాల్గొని జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వినుకొండ ప్రాంతంలో అతి నిరుపేద కుటుంబంలో జన్మించిన కవి జాషువా కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడన్నారు. ప్రతిఒక్కరూ జాషువాను ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో పయనించాలన్నారు. కార్యక్రమంలో నగర కమిషనర్ యు శారదాదేవి, విద్యుత్ శాఖ ఈఈ విజయకుమార్, నగరపాలక సంస్థ డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఆకురాతి రాజేష్, నాయకులు బేతపూడి నర్సయ్య, దేవళ్ల సుబ్బారావు, మల్లవరపు సుధారాణి, రేఖా వకుళాదేవి, గుంటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిరూరల్: నవయుగ కవి చక్రవర్తి, మహాకవి గుర్రం జాషువా జయంతి కార్యక్రమాలను ఎంటిఎంసీ పరిధిలోని తాడేపల్లిలో, దుగ్గిరాల మండలాల్లోని పలు ప్రాంతాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు.

దుగ్గిరాలలో....

దుగ్గిరాలలో గుర్రం జాషువా స్మారక కళాపరిషత్ ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీపీ దానబోయిన సంతోషరూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణలు జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ మహాకవి గుర్రం జాషువా తన రచనల ద్వారా బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడాడని అన్నారు. కార్యక్రమంలో జాషువా స్మారక కళాపరిషత్ అధ్యక్షులు పెద్దేటి యోహాను, గౌరవ సలహాదారు షేక్ సుభాని, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు (డివిఆర్), చీలి సుధాకర్, బి.సాంబయ్య, వై.చిట్టిబాబు, కె.ఇషాక్, పాములు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో....

దుగ్గిరాలలో సీపీఎం ఆధ్వర్యాన మహాకవి గుర్రం జాషువా 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, మండల కార్యదర్శి జెట్టి బాలరాజులు పాల్గొని జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం దుగ్గిరాల మండల నాయకులు ఎస్.యోగేశ్వరరావు, భీమవరపు అమ్మిరెడ్డి, కేవీపీఎస్ దుగ్గిరాల మండల నాయకులు అద్దేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో....

విశ్వనరుడు, కవిచక్రవర్తి గుర్రం జాషువా 128వ జయంతి కార్యక్రమాన్ని గురువారం సీపీఎం తాడేపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి పాల్గొని జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ కులమతాల పేరుతో గీసుకున్న పంజరానా కట్టుబడను నేను, విశ్వ నరుడను నేనని సగర్వంగా ప్రకటించిన కవికోకిల గుర్రం జాషువా అని అన్నారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.సూర్యారావు మాట్లాడుతూ జాషువా సామాజిక విప్లవకారుడని, సమాజంలో ఉన్న మూఢ విశ్వాసాలను తన కవిత్వం ద్వారా చీల్చి చెండాడని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి బూరగ వెంకటేశ్వర్లు, నాయకులు కొట్టే కరుణాకరరావు, దొంతిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, యనమాల బర్నబాస్, దర్శినపు విజయ్‌బాబు, కోట బాబూరావు, కట్టామేరి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో...



దుగ్గిరాలలో జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



తాడేపల్లిలో జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులరిస్తున్న సమితి సభ్యులు

తాడేపల్లిలో గుర్రం జాషువా సేవా సమితి కార్యాలయంలో గుర్రం జాషువా జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ముందుగా సీపీఐ నాయకులు జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జాషువా సేవా సమితి అధ్యక్షులు దర్శనపు శామ్యూల్ మాట్లాడారు. అనంతరం సేవాసమితి మాజీ అధ్యక్షులు గుండిమెడ జేమ్స్‌ను సత్కరించారు. కార్యక్రమంలో గుర్రం జాషువా సేవా సమితి కోశాధికారి చొప్పర బుల్లిబాబు, సభ్యులు బూదాల రవి, బూదాల బాబు, పెరికే బాబు, పలుకూరి రాము, సీపీఐ నాయకులు మానికొండ డాంగే, మునగాల రామారావు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ ఫూల్, స్కేటింగ్ ట్రాక్‌లను అందంగా తీర్చిదిద్దాలి

- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)
- తుది దశ పనుల పరిశీలన



పౌంటెయిన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)

మంగళగిరి: నగరంలోని డాక్టర్ వైఎస్సార్ మెమోరియల్ క్రీడాప్రాంగణం(ఆత్మకూరు తాగునీటి పథకం) ఆవరణలో పూర్తి చేసుకున్న స్విమ్మింగ్ ఫూల్, స్కేటింగ్ ట్రాక్ పనులు పూర్తయిన నేపథ్యంలో మరింత ఆకర్షణీయంగాను, అందంగాను తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) అధికారులకు సూచించారు. గురువారం నగరంలో వైఎస్సార్ మెమోరియల్ క్రీడాప్రాంగణంలో స్విమ్మింగ్ ఫూల్, స్కేటింగ్ ట్రాక్‌లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కార్పొరేషన్ సంస్థ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి సత్వరమే పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యతలో రాజీపడకుండా వేగవంతంగా పనులు చేయాలన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజిలతో తాగునీటి పథకం పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. నగరాన్ని పచ్చదనంతో కూడిన సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ యు శారదాదేవి, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరాజు, డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్, వైఎస్సార్ సీపీ పట్ట అధ్యక్షుడు ఆకురాతి రాజేష్, పట్టణ జేసిఎస్ కన్వీనర్ మహ్మద్ ఫిరోజ్, దుగ్గిరాల మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ షేక్ బాజి తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తాం

ఎంబీవీకే ట్రస్ట్ చైర్మన్ పి.మధు

తాడేపల్లిరూరల్: మహిళల అభివృద్ధి కోసం ఎంబీవీకే ట్రస్ట్ పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని ట్రస్ట్ చైర్మన్ పి.మధు అన్నారు. గురువారం తాడేపల్లిలోని మేకా అమరారెడ్డి భవన్‌లో జరుగుతున్న కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. కుట్టు శిక్షణలో ఉన్న మహిళలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలంతా పట్టుదలగా కుట్టు శిక్షణ నేర్చుకోవాలన్నారు. శిక్షణ నేర్చుకుని కుటుంబంలో ఆర్థిక అవసరాలు తీర్చుకునేందుకు చేదోడువాదోడుగా ఉండాలని కోరారు. విజ్ఞాన కేంద్రాల రాష్ట్ర కన్వీనర్ పి. మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం మొదటి బ్యాచ్‌లో కొంతమందికి శిక్షణ ఇస్తున్నామని, ఈ బ్యాచ్ ముగియగానే రెండో బ్యాచ్‌కు శిక్షణ మొదలు పెడతామని అన్నారు. కార్యక్రమంలో మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారావు, ట్రైనర్ ఎస్‌కె నాగుర్ బీ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ సదస్సు

గుంటూరు రూరల్: సేంద్రియ వ్యవసాయం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో ఆరోగ్యకరమైన పంటలను పండించవచ్చని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.రాజకుమారి తెలిపారు. గురువారం నగరంలోని కృషి భవన్‌లో గుంటూరు, పల్నాడు జిల్లాల రైతులు, శాస్త్రవేత్తలకు ప్రకృతి, సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. తిమ్మాటిక్ లీడ్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ మెంటర్స్, ఫార్మర్ సైంటిస్టులందరు తమ యొక్క పొలాల్లో ప్రయోగాలు చేసి డేటా తీసుకోవాలన్నారు. దీనివల్ల పూర్తి స్థాయిలో ప్రయోగాలు చేయవచ్చన్నారు. డేటాను ఏ విధంగా సేకరించాలో తెలిపారు. పీఆర్‌సీ వెంకటరావు మాట్లాడుతూ ఏడాది పొడవునా నేలను కప్పి ఉంచడం ద్వారా భూమిలో సేంద్రియ కర్బనం పెరుగుతుందన్నారు. అన్ని పంటలలో దేశీ రకాల విత్తనాలు వాడాలని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమిలో మైక్రోబ్స్ పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో రమ్య, టీపీపీ ఇర్ఫాన్, డీపీపీలు సుస్మిత, భవాని తదితరులు పాల్గొన్నారు.

'మన భూమి–మన దేశం' ర్యాలీ

తెనాలి: భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల ఇచ్చిన పిలుపు 'మేరా మిట్టి–మేరా దేశ్' ప్రకారం స్థానిక అయితానగర్‌లోని ఎన్ఎస్ఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా 50 మంది విద్యార్థులు వస్త్రధారణ చేశారు. వీరిలో కొందరు కోయబృందాలుగా, మరికొందరు శాంతికి చిహ్నమైన తెల్లని వస్త్రాలను ధరించారు. అంతా కలిసి మట్టి కలశాలను చేతబూని ప్రదర్శనలో పాల్గొన్నారు. ఎన్‌సీసీ క్యాడెట్లు తీన్‌మార్, డ్రమ్ముల మోతలతో నినాదాలు మారుమోగించారు. తొలుత ప్రధానోపాధ్యాయుడు రాజకిషోర్ నేతృత్వంలో విద్యాకమిటీ చైర్మన్ రాజు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. చిత్రకళా ఉపాధ్యాయుడు బెల్లంకొండ వెంకట్ పర్యవేక్షించారు. మన భూమి–మన దేశం రెండు కళ్లుగా ఆయన చెప్పారు. భూమి లేకపోతే మనిషి మనుగడే లేదన్నారు. భారతదేశంలో జన్మించిన మనమంతా భారతీయులుగా ఐకమత్యంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత, నీటి పొదుపును పాటించాలని, ఇందుకు ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరారు. మట్టి కలశాలను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావుకు అందజేస్తామని చెప్పారు.



పట్టణంలో విద్యార్థుల ర్యాలీ

ఘనంగా భగత్‌సింగ్ జయంతి



మంగళగిరి: భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గురువారం గాలిగోపురం వద్ద కల భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పించి నాయకులు మాట్లాడుతూ బ్రిటీష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన భారత స్వాతంత్య్ర సమరయోధుడు, ఉద్యమకారుడు భగత్‌సింగ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు జాలాది నవీన్‌బాబు, ఆళ్లమూడి హనోక్‌బాబు, దాసరి అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తాడికొండ: భారత స్వాతంత్య్ర ఉద్యమంలో తన విప్లవ చైతన్యంతో ఆంగ్లేయుల గుండెల్లో భయాన్ని రగిలించిన యువ విప్లవ కెరటం మహనీయుడు భగత్‌సింగ్ అని స్కౌట్స్ అండ్ గిల్డ్ సభ్యులు కొనియాడారు. భగత్‌సింగ్ 116వ జయంతిని పురస్కరించుకొని తాడికొండలో నిర్వహించిన వేడుకలలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ 14 ఏళ్లకే స్వాతంత్య్ర సంగ్రామంలో పాల్గొని 23 ఏళ్ళకే బలిదానం అయిన ఆయన తెగువ ధైర్యానికి ప్రతీక, దేశభక్తికి ప్రతిరూపం అన్నారు. అలాంటి అమరవీరుడిని స్మరించుకోవడం భావితరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమంలో ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్ గిల్డ్ సభ్యులు కె గోపాలరావు, జె సుబ్బారెడ్డి, డి రమేష్, టి మల్లేశ్వరరావు, ఎ శివశేషు, కె రామారావు, నాగేశ్వరరావు, నారాయణ, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ శంకరరావుకు పురస్కారం

లక్ష్మీపురం: లాలుపురం ఫొటోగ్రాఫర్ డి.శంకరరావుకు ప్రతిష్టాత్మక ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ప్రతిభా పురస్కారం, గోల్డ్ మెడల్ దక్కింది. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో బుధవారం నిర్వహించిన వరల్డ్ టూరిజం డే సెలబ్రేషన్స్‌లో ఆయనకు అడిషనల్ సీసీఎల్‌సీకం సెక్రటరీ, సీఈవో ఆఫ్ సెర్ప్ ఎండీ ఇంతియాజ్ అవార్డును అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయిప్రసాద్, రాయల్ ఫొటోగ్రఫిక్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ తమ్మా శ్రీనివాసరెడ్డి, ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్. వెంకటరమణ పాల్గొన్నారు.

క్యాన్సర్ చికిత్సకు రూ. 6 లక్షలు ఆర్థిక సాయం

గుంటూరు మెడికల్: క్యాన్సర్‌తో బాధపడుతున్న వ్యక్తికి గుంటూరు కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు గురువారం రూ. 6 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. నగరంలోని ప్రగతీనగర్‌లో నివసిస్తున్న రహంతుల్లా అద్దె ఇంట్లో ఉంటూ ఆటో డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. అతడికి ఐదు నెలల కిందట క్యాన్సర్ సోకింది. చికిత్సకు ఆర్థిక సాయం అందించాలంటూ రహంతుల్లా కుమార్తె కోవిడ్ ఫైటర్స్ సభ్యుల్ని సంప్రదించింది. దీంతో వారు దాతల సహాయంతో విరాళాలు సేకరించి రూ. 6 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. దాతలకు రహంతుల్లా కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

రూ. 50వేలు అందించిన మైనార్టీ సెల్ చైర్మన్

క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆటోడ్రైవర్ రహంతుల్లాకు వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ చైర్మన్ ఖాదర్‌బాషా రూ. 50వేలు ఆర్థిక సాయం అందజేశారు. విరాళాలు సేకరించేందుకు ఆయన్ను కలవడంతో స్పందించి మొట్టమొదటిగా రూ. 50వేలు అందించారని కోవిడ్ ఫైటర్స్ సభ్యులు చెప్పారు.

తాగునీరు రంగు మాత్రమే మారింది..కలుషితం కాలేదు

నగర కమిషనర్ యు శారదాదేవి



మంగళగిరి: పట్టణంలో సరఫరా అవుతున్న తాగునీరు రంగు మారిందే కాని ఎలాంటి కలుషితం కాలేదని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నగర కమిషనర్ యు శారదాదేవి పేర్కొన్నారు. తాగునీరు కలుషితం కావడంతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని వస్తున్న వార్తల నేపథ్యంలో గురువారం కమిషనర్ మాట్లాడుతూ కొద్ది రోజులుగా మున్సిపల్ నుంచి సరఫరా అవుతున్న తాగునీరు కలుషితం కావడంతో ప్రజలు అనారోగ్యాలపాలవుతున్నారని విమర్శలు వెల్లువెత్తాయని, స్పందించిన అధికారులు నీటి శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపారని తెలిపారు. ల్యాబ్ నివేదికలలో తాగునీరు కలుషితం కాలేదని తేలిందని చెప్పారు. కలుషిత తాగునీరు సరఫరా చేస్తున్నారనే అపోహలను ప్రజలు నమ్మకుండా వినియోగించుకోవచ్చన్నారు. వాతావరణ మార్పులు, సీజనల్ వ్యాధులు, వైరల్ జ్వరాలు వచ్చే అవకాముందన్నారు. సీజనల్ వ్యాధులు వైరల్ జ్వరాలు వచ్చిన వెంటనే దగ్గరలో ఉన్న వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లలో చికిత్స తీసుకుని తగిన మందులు వాడాలన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రభుత్వాసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా నీటిని కాచి చల్లార్చి తాగడంతోపాటు నీటిపాత్రలపై ఎప్పుడూ మూతవేసి ఉంచాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డ్రైనేజిలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా చూడాలన్నారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా ఎల్లప్పుడూ మూతలు పెట్టి ఉంచాలన్నారు. అపరిశుభ్ర పరిసర ప్రాంతాలతోపాటు రోడ్లపై విక్రయించే తినుబండారాలు, ఆహారపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. నీటి సరఫరా, సీజనల్ వ్యాధులకు సంబంధించి ఎటువంటి సమస్య తలెత్తినా కాల్ సెంటర్ 7093912653 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. కాల్ వచ్చిన వెంటనే నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)
- అర్బన్ హెల్త్ సెంటర్ సందర్శన



వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్కే

తాడేపల్లిరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, దానిలో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని, వైద్యులు తమ బృందాలతో ఇంటింటికి తిరిగి అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించడమే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) అన్నారు. డోలాస్‌నగర్ డ్రైవర్స్ కాలనీలోని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆయన గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈనెల 30వ తేదీ నుండి ప్రారంభంకానున్న జగనన్న ఆరోగ్య సురక్షపై డాక్టర్లు ఎన్ని సచివాలయాల పరిధిలో ఎన్ని నివాసాలు తిరిగారు? ఎంతమంది అనారోగ్యంతో ఉన్నారు, వారిలో ఎవరికైనా మెరుగైన వైద్య సేవలు అందించాలనే విషయాలను ప్రభుత్వ వైద్యులను అడిగి తెలుసుకున్నారా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి నాడు–నేడు కింద పాఠశాలలతోపాటు ప్రభుత్వ వైద్యశాలలను కూడా కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా తీర్చిదిద్దారని అన్నారు. ఆ సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం డోలాస్‌నగర్ డ్రైవర్స్ కాలనీలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌కు త్వరలో నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్‌గా గుర్తించనున్నదని తెలిపారు. ఇప్పటికే అర్బన్ హెల్త్ సెంటర్‌లో 100కుపైగా ఓపీలు చేరాయని, భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించేవిధంగా వైద్యశాలను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. డ్రైవర్స్ కాలనీలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో అక్టోబర్ 6వ తేదీ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందులో వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, ఇక్కడ ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభించకపోతే ఆరోగ్యశ్రీ వర్తించే కార్పొరేట్ ఆసుపత్రులలో మెరుగైన వైద్యసేవలు అందించేందు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అనంతరం వైద్యశాలలో కావలసిన వైద్య పరికరాలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించినందుకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే)కు డాక్టర్లు కిరణ్, మానసలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాసరావు, రమాదేవి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జేసీఎస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్‌రాజు, వైఎస్సార్‌సీపీ యువజన అధ్యక్షులు మహేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, గాలయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నాబార్డు డీడీఎం శరత్‌బాబు



మాట్లాడుతున్న నాబార్డ్ డీడీఎం శరత్‌బాబు

ఫిరంగిపురం: మండలకేంద్రంలోని సెయింట్ పాల్స్ ఆడిటోరియంలో గురువారం రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యతపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాబార్డ్ డీడీఎం శరత్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకులో తమ పొదుపును దాచుకోవాలని చెప్పారు. అధిక వడ్డీలకు ఆశపడి ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలు, గొలుసు కట్టు కంపెనీలు మాయలో పడవద్దని తెలిపారు. బ్యాంకులో నగదు తీసుకుంటే సులభ వాయిదాలలో చెల్లించవచ్చని ఎక్కువ వడ్డీలకు ఆశపడి ఆర్థికంగా నష్టపోవద్దని చెప్పారు. ఎక్కువ వడ్డీలకు ప్రైవేట్ సంస్థల్లో నగదు తీసుకోవద్దన్నారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సురక్ష యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలను వినియోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, రఘురామయ్య, అవార్డు సంస్థ సెక్రటరీ రమణయ్య, సర్పంచ్ డి.మెల్కియా, రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే



మంగళగిరి: నగర పరిధిలోని తొమ్మిది అర్బన్ హెల్త్ సెంటర్‌ల ఏరియాలలో జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటా సర్వే జోరుగా కొనసాగుతుంది. సచివాలయాల వారీగా వైద్య ఆరోగ్య శాఖ ఏఎన్ఎం, ఆశా వర్కర్‌లు, సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించి వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. ఇందిరానగర్, లక్ష్మీనృసింహకాలనీ, మార్కేండేయ కాలనీ, కాజ, ఆత్మకూరు, యర్రబాలెం, నిడమర్రు, రామచంద్రపాలెంలలో గురువారం వలంటీర్లతో కలిసి వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రజలకు సర్వే గురించి వివరాలను వివరించి పరీక్షలు నిర్వహించడంతోపాటు ప్రథమ చికిత్స నిర్వహించి మరింత మెరుగైన వైద్యం అవసరమనుకున్న రోగులను ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు.

ఫిరంగిపురం: మండలంలోని పలు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వేను ఆరోగ్య సిబ్బంది ముమ్మరంగా చేస్తున్నారు. మండల కేంద్రంలోని కొండమెట్ల బజారు, రసూల్‌పేట, సెయింట్‌పాల్స్ హైస్కూల్‌రోడ్డు, వేములూరిపాడులోని ప్రధాన రహదారి, సచివాలయం రోడ్డు, ఎస్సీ కాలనీ ప్రాంతాల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆరోగ్య వివరాలు యాప్‌లో నమోదు చేస్తున్నారు. అవసరమైన వారికి జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరం నిర్వహించే సమయాన్ని తెలియజేస్తూ టోకెన్లు అందజేస్తున్నారు.

అన్నదానం పుణ్యకార్యం

నెహ్రూనగర్: అన్నదానం పుణ్యకారంతో సమానమని నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు పేర్కొన్నారు. శ్రీనివాసరావుపేట, సంగడిగుంట రెడ్ల బజార్ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న గురువారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల్లో భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నిమ్మల వెంకటరమణ, సంకూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.